# తిరుమల దైవం

చారిత్రక వివరం

---

ఆంగ్ల మూలం

**శ్రీనివాస రంగరామానుజన్**

అనువాదం

**డాక్టర్ సత్యవోలు సుందరసాయి**

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | భారతావనిలో దేవాలయాల పరిణామక్రమం | 23 |
| 2. | వివిధవంశాల హయాంలో హిందూదేవాలయాలు | 43 |
| 3. | కలాభ్రుల కల్లోలం – చీకటి రాజ్యం | 62 |
| 4. | తిరుమల వైభవ తొలి సంధాతలు పల్లవులు | 72 |
| 5. | శివ, సుబ్రహ్మణ్య, శక్తి, విష్ణు?? | 89 |
| 6. | తిరుమల దైవం – ఆళ్వారుల భక్తిభావజాలం | 109 |
| 7. | నమ్మాళ్వార్ నెడియోన్ (విష్ణువు) | 131 |
| 8. | తొండమాన్ ఇళన్ తిరైయన్ మానవ వ్యవస్థాపకుడు | 143 |
| 9. | శ్రీవేంకటేశ్వర ఇతిహాసమాల పౌరాణిక, చారిత్రిక, కల్పితగాథల కలగూరగంప | 159 |
| 10. | ఆదిశంకరాచార్య తిరుమలను దర్శించారా? | 175 |
| 11. | మలయప్ప స్వామి – మాలిక్ కపూర్ | 201 |
| 12. | బౌద్ధం – జైనం | 219 |
| 13. | నవయానుల (నవబౌద్ధుల) చోద్యం | 246 |

అధ్యాయము – 1

# భారతావనిలో దేవాలయాల పరిణామక్రమం

**భా**రతదేశం పుణ్యభూమి. కర్మభూమి. వేదభూమి. తరతరాల సంస్కృతీసంప్రదాయాల పుట్టినిల్లు. మహోన్నత సాహితీ సాంస్కృతిక వైభవనిలయం మన భారతదేశం అంటూ ఎందరెందరో ప్రశంసించిన వైనం మనకు తెలుసు.

మన సాంస్కృతికవిభవానికి, ఉత్తమసంస్కృతికి కారణమైన సంఘటనలకు ఒక చరిత్ర లేదా?

మన సంస్కృతిని కాలానుగుణంగా చరిత్రగా చెప్పుకోలేమా? ఆ అంశాలకు కాలాన్ని నిర్దిష్టంగా సూచించలేమా?

ప్రపంచదేశాలకే నవనాగరికతా ప్రభావాన్ని చూపించగల అద్భుతమైన మన దేశసంస్కృతికి, చరిత్ర కాలాను గుణంగా లేదంటారు పాశ్చాత్యులు. కాలాన్ని సూచిస్తూ సాంస్కృతిక, సంస్కృతీక్రమాన్ని, పరిణామాలను, అంశాలను పేర్కొనడంలో భారతీయులకు అవగాహన లేదనేది వారి విమర్శ.

ఆ విమర్శలు, వ్యాఖ్యానాలు తప్పు అని పూర్తిగా తీసిపారెయ్యనూ లేము, అలాగే ఒప్పు అని ఒప్పుకోనూలేము. గ్రీకు, ఐరోపాలలో ఉన్నట్లు చరిత్ర రచనా పద్ధతులు దక్షిణ ఆసియా ఖండంలో లేవు.

హిందూయిజంలో పౌరాణికవ్యాఖ్యానాలు, కథలు, ఇతిహాసాలు, పురాణాలు ఇతోధికంగా ఉన్నాయనీ, చరిత్రకు, కాలానుగుణంగా నమోదైన అంశాలు పరిణామాలు, పౌరాణికాలు – వీటి మధ్య నిర్దిష్టమైన పరిమితులు గానీ, వ్యత్యాసం గానీ లేవనీ, భారతీయ అధ్యయనాల పండితుడు డాక్టర్ గావిన్ ఫ్లడ్ అంటారు. ఆ రకంగా వ్యాఖ్యానిస్తూనే భారతదేశాన్ని చరిత్రహీనంగా వర్ణించడాన్ని ఆయన తిరస్కరించారు. అలా వర్ణించడం అద్వితీయమైన, బలోపేతమైన హిందూసంస్కృతిని